మెట్‌పల్లి : ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

జగిత్యాల : ఓటును వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు, మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల : ఓటు వేసిన ఎమ్మెల్సీ రమణ కుటుంబ సభ్యులు

ధర్మపురి : ధర్మపురిలో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న ఎంపీ అభ్యర్థి ఈశ్వర్

కోరుట్ల రూరల్ : పైడిమడుగులో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

జగిత్యాల: ఓటు వేసిన జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

పోలింగ్ ప్రశాంతం

- జిల్లాలో 73.62 పోలింగ్ నమోదు
- పోలింగ్ సరళిని తనిఖీ చేసిన కలెక్టర్ యాస్మిన్ బాషా
- కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

జగిత్యాల, మే 13 : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. లోక్‌సభ ఎన్నికల్లో జిల్లాలో 73.62 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సోమవారం సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ శాతం నమోదైంది. నిజామాబాద్ పరిధిలో కోరుట్ల నియోజకవర్గంలో 1,16,382 పురుషులు, 1,28,863 మహిళలలు, నలుగురు థర్డ్ జెండర్లు ఓటు వేయగా, 73.85 శాతం ఓటింగ్ నమోదైంది. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో 1,13,392 పురుషులు, 1,23,259 మహిళలు, 24 మంది థర్డ్ జెండర్లు ఓటు వేయగా, 73.65 శాతం ఓటింగ్ నమోదైంది. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో 1,12,442 మంది పురుషులు, 1,18,338 మహిళలు, ఆరుగురు థర్డ్ జెండర్లు ఓటు వేయగా, 2,30,786 ఓట్లతో 73.34 శాతం నమోదయ్యింది. జిల్లాలో 3,42,216 మంది పురుషులు, 3,70,460 మంది మహిళలు, 34 మంది థర్డ్ జెండర్ ఓట్లు, మొత్తం 7,12,710 ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 7 గంటల వరకు 73.62 శాతం నమోదైనట్లు కలెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం 7 నుంచి 11 గంటల వరకే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. తిరిగి సాయంత్రం 4నుంచి 6గంటల వరకు ఓటర్లు పెద్ద సంఖ్యలో వచ్చి ఓట్లు వేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ సరళిని కలెక్టర్ యాస్మిన్ బాషా ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్దకు సిబ్బంది తీసుకుని రాత్రి 10 గంటల వరకు చేరుకున్నారు. వాటిని అర్ధరాత్రి వరకు నిజామాబాద్ కౌంటింగ్ సెంటర్లలో భద్రపరచడానికి ఏర్పాట్లు చేశారు.

జగిత్యాల, మే 13 : జగిత్యాల మండలంలోని అంతర్గాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాధిక దంపతులు, మాజీ మంత్రి రాజేశం గౌడ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. అరవింద్ నగర్‌లోని పురాణిపేట హై స్కూల్‌లో ఎమ్మెల్సీ ఎల్.రమణ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటేశారు. జగిత్యాలలోని జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా మోడల్ పోలింగ్ స్టేషన్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని ఎకో గ్రీన్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పరిశీలించారు. అనంతరం సెల్ఫీ పాయింట్‌లో ఫొటో దిగారు. అంతకు ముందు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల బూత్ నెం.177లో కలెక్టర్ యాస్మిన్ బాషా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. జగిత్యాల అర్బన్ మండల గోపాల్‌రావుపేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జగిత్యాల కలెక్టరేట్, మే 13 : ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించి బందోబస్తును, ఎన్నికలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

రాయికల్, మే 13: రాయికల్‌లో 51,994 మంది ఓటర్లు ఉండగా, 39,885 ఓట్లు పోలయ్యాయి. 76.71 శాతం పోలింగ్ జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. పట్టణంతోపాటు అల్లీపూర్ పోలింగ్ కేంద్రాన్ని బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పరిశీలించారు.

పెగడపల్లి, మే 13: మండంలోని మహిళా మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఓటేసిన అనంతరం సెల్ఫీలు దిగారు.

కోరుట్ల, మే 13: పట్టణంలోని 54 పోలింగ్ బూతుల్లో ఓటర్లు బారులు తీరారు. పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌ల్లో నిజామాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఉన్నారు.

మెట్‌పల్లి, మే 13: ఎన్నికల అబ్జర్వర్ అలైక్‌వా జ్వార్ మెట్‌పల్లి పట్టణంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంతతో కలిసి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మెట్‌పల్లి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత పట్టణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు తనయుడు కపిల్ లండన్ నుంచి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మెట్‌పల్లి రూరల్, మే 13: మండలంలోని వెల్లుల్ల, జగ్గసాగర్, రాంలచ్చక్కపేట, ఆత్మకూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పర్యటించారు. బీఆర్ఎస్ శ్రేణులను కలిసి పోలింగ్ సరళిపై ఆరా తీశారు.


ధర్మపురి : పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

జగిత్యాల :కృష్ణానగర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

జగిత్యాల : సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల : డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద పోలింగ్ సిబ్బంది

కోరుట్ల రూరల్ , మే 13 : పైడిమడుగు, మాదాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పరిశీలించారు. ఆయన వెంట జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ స్వరూప, జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ వెంకట్రావు ఉన్నారు.

గొల్లపల్లి, మే 13 : గొల్లపల్లిలో 27 గ్రామాల్లో 44 పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించారు. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారు.

వెల్గటూర్, మే 13 : కిషన్‌రావుపేటలోని 90వ పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎం మొరాయించడంతో నూతన మిషన్‌ను అమర్చిన 2 గంటల అనంతరం తిరిగి పోలింగ్ మొదలైంది, పైడిపల్లిలో 101 పోలింగ్ స్టేషన్‌లో ఈవీఎం మొరాయించడంతో 40 నిమిషాల తరువాత తిరిగి మొదలైంది.

ధర్మపురి, మే 13 : నియోజకవర్గ వ్యాప్తం గా 73.62 శాతం పోలింగ్ నమోదైనట్లు అడిషనల్ కలెక్టర్ దివాకర తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో 2,30,786 మంది ఓటర్లుండగా 1,18,338 మంది మహిళలు, 1,12,442 మంది పురుషులు ఉన్నారు. ఇందులో 1,69,905 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం పో లింగ్ సరళిని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు.

మేడిపల్లి, మే 13 : మండలంలోని 12 గ్రామాల్లో 76.03 శాతం, భీమారం మండలంలోని 13 గ్రామాల్లో 76.07 శాతం పోలింగ్ అయినట్లు మేడిపల్లి, భీమారం తహసీల్దార్లు వసంత, రవికిరణ్ తెలిపారు. గోవిందారం కేంద్రం వద్ద కారోబార్ ఓ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్నాడని ఇరు పార్టీల మధ్య గొడవ జరిగింది. అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని కారోబార్‌ను అక్కడి నుంచి పంపించివేశారు. ఎన్నికలవేళ హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఐడీఏఎస్ ఆఫీసర్, ఫైనాన్స్ డైరెక్టర్, ఐపీఎస్ అకాడమి, డీఆర్డీవో అందె పోశెట్టి, భార్య కవిత, కూతురు తన్మయి, కుమారుడు భువన్ భీమారం మండ లం మన్నెగూడెంకు వచ్చి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

మల్యాల, మే 13 : మండల కేంద్రంలోని మోడల్ కేంద్రంలో 40 మంది మహిళలకు సెక్టరియల్ అధికారి వరాల వెంకట్ ప్రత్యేకంగా వాయినాలను అందజేశారు. రామన్నపేటలోని పోలింగ్ బూత్ 311లో ఉదయం 7:30 సమయంలో ఈవీఎం మొరాయించగా, అధికారులు ఈవీఎంలను సరిచేయించారు. మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య కుటుంబ సభ్యులతో కలిసి బల్వంతాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొడిమ్యాల, మే 13 : మండలంలోని 24 గ్రామాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హిమ్మత్‌రావుపేటలో జడ్పీటీసీ దంపతులు పునుగోటి ప్రశాంతికృష్ణారావు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

సారంగాపూర్, మే 13 : బీర్‌పూర్ మండలంలో మంగెళ, తుంగూర్, సారంగాపూర్ మండలంలోని రేచపల్లి, అర్పల్లి గ్రామాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ఆయా కేంద్రాల్లో ఎస్ఐలు పోలీసులతో ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి స్వగ్రామం బీర్‌పూర్‌లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద గొల్లపల్లి రవీందర్ ఓటర్ లిస్ట్‌లో పేరు లేకపోవడంతో అధికారులతో వాగ్వాదానికి దిగాడు. అతని ఓటు తుంగూర్ కాకుండా జగిత్యాలలోని దరూర్‌లో నమోదైందని ఇప్పు డేం చేయలేమని అధికారులు పేర్కొన్నారు.

మల్లాపూర్, మే 13: ముత్యంపేటలోని పోలింగ్ కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పరిశీలించి, కార్యకర్తలతో మాట్లాడారు. మండలంలోని ఎంపీ స్వతంత్ర్య అభ్యర్థులు గుండంపల్లిలో సాయి కృష్ణ, రాఘవపేటలో రాజేందర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇబ్రహీంపట్నం,మే 13 : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ సరళిని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పరిశీలించారు.

కథలాపూర్, మే 13 : మండలంలోని భూషణ రావుపేటలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మెట్‌పల్లి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సారంగాపూర్ : రేచపల్లిలో ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు

కోరుట్ల రూరల్ : పైడిమడుగులో పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన మహిళలు

జగిత్యాల : ఓటు వేసి గుర్తు చూపిస్తున్న యువతులు

కథలాపూర్: ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

పెగడపల్లి : పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు

కోరుట్ల : మున్సిపల్ కార్యాలయం మోడల్ పోలింగ్ బూత్‌లో ఓటర్లు

గొల్లపల్లి :ఓట్లు వేయడానికి బారుల తీరిన ఓటర్లు

మొరాయించిన ఈవీఎం..

- రెండు గంటల పాటు నిలిచిన పోలింగ్

కోరుట్ల : అయ్యప్ప గుట్ట పోలింగ్ కేంద్రంలో క్యూలో ఓటర్లు

కోరుట్ల, మే 13: పట్టణంలోని అయ్యప్పగుట్ట ప్రైమరీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన 160వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మిషన్ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మొరాయిం చింది. దీంతో రెండు గంటలపాటు అంతరాయం కలిగింది. క్యూలైన్లో ఉన్న 30 మంది ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. తమను బయటకు పంపించాలని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. 8 గంటల తర్వాత ఈవీఎంను సరిచేసి అందుబాటులోకి తెచ్చి క్యూలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. సమస్య తలెత్తిన పోలింగ్ కేంద్రం వద్ద సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐ కిరణ్‌కుమార్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిన్నకొల్వాయి @ 100 శాతం

- ఓటెత్తిన గిరిపల్లె

అభినందించిన కలెక్టర్

సారంగాపూర్, మే13: సెలివిచ్చినా ఓటేయకుండా పట్టణ వాసులు ముఖం చాటేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆ 'గిరి'పల్లె ఓటుతో చైతన్యాన్ని చాటింది. సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయిలో 100 శాతం పోలింగ్ నమోదైంది. గ్రామంలో 110 మంది ఓటర్లు ఉండగా అందరూ ఓటేశారు. ఉపాధి కోసం మధ్యప్రదేశ్‌లోని సింగ్రోల్‌కు వెళ్లిన గ్రామానికి కోట్నాక శ్రీను-హరిప్రియ వందలాది కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి ఓటు హక్కు వినియోగించున్నారు. 100 శాతం ఓటింగ్‌కు కృషి చేసిన సెక్టోరల్ చక్రు నాయక్, కార్యదర్శి ముద్దం విజయ, బీఎల్వో యశోద, రూట్ అధికారి రాజ్‌కుమార్‌ను కలెక్టర్ యాస్మిన్ బాషా ఫోన్ చేసి అభినందించారు.

మహిళ లకు వాయినం

మహిళకు వాయినం అందజేసిన సెక్టరోల్ అధికారి వెంకట్

మల్యాల, మే 13: మల్యాల గవర్నమెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్‌కేంద్రానికి 40 మంది మహిళలు ఒకేలా నీలిరంగు చీరెలు ధరించి ఓటేసేందుకు వచ్చారు. వీరికి సెక్టోరియల్ అధికారి వెంకట్ వాయినం అందించి అభినందించారు.

65 ఏండ్ల వయసులో మొదటి ఓటు

ఓటు హక్కు వినియోగించుకున్న సత్యనారాయణ

రాయికల్, మే 13 : రాయికల్‌కు చెందిన అందె సత్యనారాయణ 65 ఏండ్ల వయస్సులో మొదటిసారి ఓటేశాడు. ఆయన 45 ఏండ్ల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్తున్నాడు. పలుసార్లు ఇంటికి వచ్చిన సందర్భాల్లో ఎన్నికలు లేకపోవడంతో ఓటేయలేదు. నెల క్రితం సెలవుపై ఇంటికి వచ్చిన ఆయన సోమవారం ఓటుహక్కు వినియోగించుకున్నాడు.

పుట్టెడు దుఃఖంలోనూ ఓటేసి

ఓటు వేసిన గంగాధర్

రాయికల్, మే 13: పుట్టెడు దుఃఖంలోనూ ఓటేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాడు ఇటిక్యాలకు చెందిన తోకల గంగాధర్. సోమవారం ఉదయం తల్లి మల్లు అనారోగ్యంతో మరణించింది. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత గంగాధర్ కుటుంబీకులతో కలిసి వచ్చి ఓటేశాడు.

ఓటు హక్కు కోసం దేశాలు దాటి.. రాష్ట్రాలు దాటి

మెట్‌పల్లి, మే13: ఇంటికి సమీపంలోనే ఉన్న సెంటర్లో ఓటేయడానికి ఎంతో మంది బద్ధకిస్తున్న ఈ రోజుల్లో కొంత మంది మాత్రం స్ఫూర్తిని చాటుతున్నారు. ఓటును అమూల్యమైనదిగా భావించిన వారంతా దేశాలు దాటి.. ఇతర రాష్ట్రాలు దాటి మరీ సొంతూళ్లకు వచ్చి ఓటేశారు. మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లు తనయుడు కపిల్ ఓటు వేసేందుకు లండన్ నుంచి మెట్‌పల్లి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయికి చెందిన కోట్నాక శ్రీను మధ్యప్రదేశ్‌లోని సింగ్రోల్ జిల్లాలో ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కుటుంబసభ్యులతో కలిసి అక్కడే ఉంటున్న ఆయన, ఇప్పుడు భార్య హరిప్రియతో స్వగ్రామానికి వచ్చి ఓటు వేశాడు.

సెల్ఫీ మోజు.. పోలీసు కేసు

ఇబ్రహీంపట్నం, మే 13 : ఓటేసి పోలింగ్ బూత్‌లో సెల్ఫీ తీసుకున్న వ్యక్తిపై కేసు నమోదైంది. వేములకుర్తికి చెందిన రెడ్డవేని జయరాజ్ పోలింగ్‌స్టేషన్‌కు సెల్‌ఫోన్ తీసుకెళ్లాడు. ఓటేసిన అనంతరం సెల్ఫీ తీసుకున్నాడు. కలెక్టరేట్ నుంచి ఎన్నికల అధికారులు వెబ్‌కాస్టింగ్ ద్వారా గుర్తించి అక్కడి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

కొడుకు ఓటు తండ్రి..

మెట్‌పల్లి,మే13: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లో కొడుకు ఓటును తండ్రి వినియోగించుకున్నాడు. పట్టణానికి చెందిన మహ్మద్ షంషీర్ సోమవారం ఓటేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చాడు. అయితే ఆ ఓటు పడ్డదని సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యాడు. తన ఓటును వేరే వారు ఎలా? వేస్తారని నిలదీశాడు. అయితే ఓటు అతడి తండ్రి ఇమామ్ వేసినట్లుగా గుర్తించారు. అలాగే మున్సిపల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సెంటర్‌లో 16వ వార్డుకు చెందిన జిన్నా లక్ష్మికి బదులుగా మరొకరు ఓటు వేశారు. ఆమెకు సాయంత్రం మళ్లీ టెండర్ ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సీబీఎస్ఈ ఫలితాల్లో కేజీఆర్, శ్రీచైతన్య ప్రతిభ

జగిత్యాల, మే 13 : జిల్లా కేంద్రంలోని కేజీఆర్, శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు సీబీఎస్ఈ ఫలితాల్లో ప్రతిభ చూపారు. ఈరోజు ప్రకటించిన ఫలితాల్లో సిరిపురం కార్తీక్ కుమార్ 500 మార్కులకు 469 సాధించాడు. దిర్తి శ్రీలత 465, జవ్వాజీ శ్రీలత 465, బైన పూర్ణచందు 461, గుండు అభిరాం 459, మండలోజు అక్షిత 455, బండారు చరణ్‌తేజ 454 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ కె గంగారెడ్డి, డైరెక్టర్ కె గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సనత్ కుమార్, పూర్ణచందర్ అభినందించారు.

ఆలయానికి ఆర్థిక సహాయం

రాయికల్, మే 13 : భూపతిపూర్ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి మెట్‌పెల్లికి చెందిన బర్ల గౌతమ్ కుమార్, డాక్టర్ మౌనిక దంపతులు యాభై వేల ఆర్థిక సహాయాన్ని ఆలయ అభివృద్ధికి విరాళంగా అందజేశారు. అర్చకులు వెంకట కృష్ణ వారిని సన్మానించారు. ఇక్కడ ఆలయ చైర్మన్ సంకోజి మహేశ్, అర్చకులు కాకుస్తం వెంకట కృష్ణ, వెంకట రమణ, జోగ రమేశ్, జక్కుల రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, మే 13 : పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపు ఆవరణలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 212 పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ పౌరుడిలా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును చూసి మోసపోయామని గ్రహించిన ప్రజలు ఒక నిశ్శబ్ద విప్లవంలా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు నిలిచారన్నారు. తమకు ఉన్న సమాచారం మేరకు రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు 14 ఎంపీ స్థానాలు వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీ పాలించాయని, ఆ రెండు పార్టీలు బూత్‌లు, తిట్లపురాణాలు తప్ప ప్రజల సంక్షేమం, వైద్య, విద్య కోసం చేసిందేమి లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ప్రాంతీయ పార్టీల వైపు ఉన్నారని, కేంద్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ పార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు.

కొండగట్టు అన్నదాన సత్రానికి రూ.లక్ష విరాళం

ఆలయ సిబ్బందికి రూ.లక్ష చెక్కును అందజేస్తున్న దాత కృష్ణ

మల్యాల, మే 13 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో ప్రతిరోజూ నిర్వహించే నిత్యాన్నదాన నిధికి హైదరాబాద్‌కు చెందిన కృష్ణఅంజలి దంపతులు రూ.1లక్ష విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. సత్రం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డి దాత చెక్కును అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఇక్కడ ఆలయ ఇన్‌స్పెక్టర్ సంపత్, లక్ష్మీరాజు, దర్మేందర్ తదితరులున్నారు.

ఒకరిపై కత్తితో దాడి

కోరుట్ల, మే 13: పట్టణంలోని నయీం నగర్‌కు చెందిన షేక్ అబ్దుల్లాపై సోమవారం కత్తితో దాడి జరిగింది. బాధితుడు తెలిపి న